ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కుమరం భీం
జిల్లా వార్తలు
8
ఆదివారం 28 జూలై 2024



ఆసిఫాబాద్ తహసీల్దార్‌గా రోహిత్

ఆసిఫాబాద్ రూరల్, జూలై 27: ఆసిఫాబాద్ తహసీల్దార్‌గా రోహిత్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. వాంకిడిలో పనిచేస్తున్న ఆయన బదిలీపై ఆసిఫాబాద్‌కు వచ్చారు. ఇక్కడ పనిచేసిన శ్రీనివాస్‌దేశ్‌పాండే మంచిర్యాల జిల్లాకు బదిలీఅయ్యారు. ఈ సందర్భంగా డీటీ పోచన్న, ఆర్ఐ చిన్ను ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా మాజీ ఎంపీటీసీ గాదవేణి మల్లేష్, నాయకులు చరణ్, ప్రతాప్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

సీపీఆర్‌తో పునర్జన్మ



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ వినోద్

ఆసిఫాబాద్ రూరల్, జూలై 27: అకస్మాత్తుగా పడిపోయి ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి సీపీఆర్ చేయడంవల్ల పునర్జన్మ ఇచ్చిన వారమవుతామని అడ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ వినోద్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో సీపీఆర్‌పై ఆయన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రతిఒక్కరూ సీపీఆర్‌పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సీపీఆర్ చేయడంవల్ల 30నుంచి60శాతం వరకు మనిషిని బతికించుకోవచ్చని తెలిపారు. ఆక్సిజన్ అందకపోవడం వల్ల బ్రెయిన్‌డెడ్ అయిపోతుందని, పేషంట్‌ని బతికించడం కష్టమవుతుందని తెలిపారు. కానీ సీపీఆర్ చేయడంతో కొంతవరకు బతికించే అవకాశం ఉంటుందన్నారు. 18సెకన్లకు 30సార్లు కంప్రెస్ చేయాలని, రెండుసార్లు బ్రీతింగ్ అందించాలని తెలిపారు. వెంటనే 108కి సమాచారం ఇచ్చి ఆసుపత్రికి తీసుకెళ్లే వరకు సీపీఆర్ చేయాలని, ఆక్సిజన్‌ను ఎప్పకప్పుడు అందిస్తూ ఉండాలని తెలిపారు. హార్ట్ ఎటాక్, కార్డియా అరెస్టు గురించి క్లుప్తంగా వివరించారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల ధర్నా


కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులు

ఆసిఫాబాద్, జూలై 27: విద్యాశాఖ సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని శనివారం రెబ్బెన మండలం నుంచి ఆసిఫాబాద్ కలెక్టరేట్ వరకు ఎస్ఎస్ఏ ఉద్యోగులు పాదయాత్ర చేపట్టారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023 సెప్టెంబర్‌లో సమగ్రశిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని అప్పటి పీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారన్నారు. ఇప్పటివరకు కనీస వేతనాలు అమలు చేయడం లేదన్నారు. వరంగల్‌లో రిలే దీక్షలు చేస్తున్న సమయంలో శిబిరాన్ని సీఎం రేవంత్‌రెడ్డి పీసీసీ హోదాలో తమప్రభుత్వం రాగానే సమస్య పరిష్కరించి రెగ్యులర్ చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. వారికి పీజీహెచ్‌ఎం జిల్లా అధ్యక్షుడు సుభాష్, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఊశన్న, టీపీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఏ ఉద్యోగులు మోహన్, తుకారాం, నగేష్, దేవేందర్, మహేశ్వర్, సత్యనారాయణ, రాజేష్, సంతోష్, సోను, సందీప్, రాము, సుభాష్, రమేష్, దేవన్న, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు బ్లాక్‌లను సింగరేణికి కేటాయించాలి

● సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండారు రవికుమార్


సమావేశంలో మాట్లాడుతున్న రవికుమార్

ఆసిఫాబాద్, జూలై 27: తెలంగాణలోని బొగ్గుబ్లాక్‌లను సింగరేణికే నేరుగా కేటాయించాలని, వేలంపాటను ఆపాలని సీపీఎంరాష్ట్రకమిటీ సభ్యుడు బండారు రవికుమార్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ సింగరేణి పరిరక్షణకు సీపీఎంఆధ్వర్యంలో ఈనెల29నుంచి సింగరేణి పరిరక్షణయాత్రను చేపడుతున్నట్లు తెలిపారు. యాత్రను బెల్లంపల్లిలో సీపీ ఎం రాష్ట్రకార్యదర్శి తమ్మినేనివీరభద్రం ప్రారంభిస్తారన్నారు. వచ్చేనెల5వరకు ఎనిమిదిరోజుల పాటు కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో రాజన్న, శ్రీనివాస్, దినకర్, కార్తీక్, ఆనంద్‌కుమార్, రాజేందర్, మాలశ్రీ, టికానంద్ పాల్గొన్నారు.

'భూసమస్యలు పరిష్కరించేందుకు పూర్తి అధికారం ఇవ్వాలి'

జైనూర్, జూలై 27: గిరిజన ప్రాంతంలో భూసమస్యలు పరిష్కరించేందుకు ఐటీడీఏ పీవో కు పూర్తి అధికారం కల్పించాలని ఆదివాసీ విద్యార్థి, ఆదివాసీ సంక్షేమపరిషత్ డిమాండ్‌చేసింది. మండలకేంద్రంలో శనివారం విద్యార్థి సంఘం జిల్లాఅధ్యక్షుడు సెడ్మకీ భగ్వంత్‌రావ్ విలేకర్లతో మాట్లాడుతూ 1970 చట్టం ప్రకారం గిరిజనభూములు అన్యాక్రాంతం కాకుండా ఐటీడీవో పీవో చర్యలు తీసుకుంటున్నారని వారికి పూర్తిఅధికారులు కల్పిస్తే గిరిజన భూములకు రక్షణ ఉంటుందన్నారు. ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో ఆదివాసీ సంక్షేమపరిషత్ జిల్లా అధ్యక్షుడు మడావి మనోహర్, జిల్లా గౌరవ అధ్యక్షుడు మేస్రాం షేకు, జిల్లా ప్రధాన కార్యదర్శి గేడాం మారుతి తదితరులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని ఒకరి మృతి

రెబ్బెన, జూలై 27: మండలంలోని రైల్వే ట్రాక్‌వద్ద పట్టాలు దాటుతుండగా శనివారం ఒకరు మృతిచెందినట్టు జీఆర్‌పీ హెడ్‌కానిస్టేబుల్ సురేష్‌గౌడ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. రెబ్బెన మండలం సింగిల్‌గూడ గ్రామానికి చెందిన శాంతబాయి(52) మండలంలోని సింగిల్‌గూడ వద్ద ట్రాక్ దాటుతుండగా, మంచిర్యాల నుంచి మహారాష్ట్రకు వెళ్లుతున్న గూడ్స్ రైలు ఢీకొనటంతో అకడికక్కడే మృతిచెందినట్టు ఆయన తెలిపారు. వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పజెప్పినట్టు ఆయన పేర్కొన్నారు.

- ప్రాణహిత వరదలో మునిగిన పత్తి
- భారీ వర్షాలతో తీరని నష్టం
- మొక్క మొలిచే వరకు అనావృష్టి.. మొలిచాక అతివృష్టి
- ఇబ్బందులు పడుతున్న అన్నదాతలు


ప్రాణహిత వరదలతో మురిగిపోయిన పత్తి

తీవ్ర నష్టం

ఆరుగాలం శ్రమించి సాగుకు శ్రీకారం చుట్టిన రైతులకు ప్రాణహిత వరద రూపంలో తీరని దుఃఖాన్ని మిగిల్చింది. ఎన్నో ఆశలతో సాగుకు శ్రీకారం చుట్టిన రైతుకు ఆదిలోనే హంసపాదు ఎదురైంది. వేలాది రూపాయలు అప్పు తెచ్చి మరీ సాగు చేసిన అన్నదాతకు ఈ ఏడాది అప్పులే మిగిలేలా ఉన్నాయి. మొక్క మొలిచే వరకు అనావృష్టి ఎదురైతే.. మొలిచాక అతివృష్టితో రైతులు తీవ్రంగా నష్టపోయారు. వారం రోజులుగా భారీ వర్షాలు కురవడంతో ప్రాణహితకు భారీ వరదలు వచ్చాయి. దీంతో ప్రాణహిత బ్యాక్‌వాటర్ పంట పొలాల్లోకి చేరి రైతులు సాగు చేసిన పత్తి వరద నీటిలో మునగడంతో ఆందోళన చెందుతున్నారు.

- బెజ్జూరు.

సిర్పూర్ నియోజకవర్గంలోని బెజ్జూరు, చింతలమానేపల్లి, కౌటాల, సిర్పూర్(టి), దహెగాం, పెంచికలపేట మండలాల పరిధిలో ప్రాణహిత, పెన్‌గంగ నదులు ప్రవహిస్తున్నాయి. ఏటా వర్షాకాలంలో వరదలు వచ్చినప్పుడల్లా మహారాష్ట్రలోని ఎగువ ప్రాంతం లో వర్షాలు కురవడం, అక్కడి ప్రాజెక్టుల నుంచి నీటిని వదలడంతో ప్రాణహితకు భారీగా వరద పోటెత్తుతోంది. దీంతో బ్యాక్‌బాటర్ పూర్తిగా పంట చేలల్లోకి చేరి రైతులు సాగుచేస్తున్న పత్తిపంట వరదనీటిలో మునిగి తీవ్రంగా నష్టపోతున్నారు. దీంతో ప్రాణహిత తీరంలో ఏటా రైతులకు కష్టాలు.. నష్టాలు తప్పడం లేదు. ప్రాణహిత తీర ప్రాంతాలైన బెజ్జూరు మండలంలోని పాపన్‌పేట, తలాయి, తిక్కపల్లి, బీమారం, సోమిని, పాతసోమిని, నాగేపల్లి, ఇప్పలగూడ, బండలగూడ, దహెగాం మండలంలోని మొట్లగూడ, రావులపల్లి, దిగిడ, రాంపూర్, చింతలమా నేపల్లి మండలంలోని గూడెం, చిత్తామ, కేతిని, బూరేపల్లి, కౌటాల మండలంలోని రణవెల్లి, తాటిపల్లి, తుమ్మిడిహేటి, గుండాయిపేట,సిర్పూర్(టి)మండలంలోని వెంకట్రావుపేట, టోంకిని, పారిగాం, లోనవెల్లి తదితర గ్రామాల్లో వరదల కారణంగా ఏటా పత్తికి నష్టం వాటిల్లుతోంది. ఆయాప్రాంతాల్లో ప్రాణహిత, పెన్‌గంగ నదుల బ్యాక్ వాటర్‌తో పత్తినిండా మునుగుతోంది.

వారం నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు తీర ప్రాంతాల్లోని మండ లాల్లో బెజ్జూరులో 1500ఎకరాలు, కౌటాలలో 300 ఎకరాలు, దహెగాంలో 1800ఎకరాలు, చింతలమానే పల్లిలో 550ఎకరాలు, పెంచికలపేటలో 900ఎక రాలు, సిర్పూర్(టి)లో 350ఎకరాల పత్తికి నష్టం కలిగింది.

విపత్తు తొలగేదెన్నడో?

ఏటా ఈ సీజన్‌లో వరదల కారణంగా పత్తికి విపత్తు ఏర్పడుతున్నా ప్రభుత్వం నుంచి మాత్రం ఎలాంటి సాయం అందడం లేదు. ప్రతీసారి వరదలు వచ్చినప్పుడల్లా వ్యవసాయశాఖ సర్వేలు నిర్వహించి పంటనష్టం అంచనాలు తయారు చేసి ప్రభుత్వా నికి నివేదికలు ఇవ్వడమే తప్ప ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయం అందిన దాఖలాలు లేవు. దీంతో రైతులు నది పరివాహకప్రాంతాల్లో సాగు చేయడం మానుకునే పరిస్థితులు ఎదురవుతున్నాయి. వరదలు వచ్చే ప్రాంతాలను గుర్తించి ఒడ్డు వెంట కరకట్టలు ఏర్పాటు చేసినట్లయితే వరద నీరు రాకుండా ఉంటుందని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

కోలుకోని దెబ్బ..

ప్రాణహిత బ్యాక్‌వాటర్ కారణంగా రోజుల తరబడి పత్తి నీటిలో ఉండటంతో పత్తి మొక్కలు మురిగిపోతున్నాయి. కొన్ని సందర్భాల్లో ఏపుగా పెరిగిన చేనులోకి వరద నీరు వచ్చి ఉండడం వల్ల మొక్క ఎదగలేక, తెగుళ్ల బారిన పడి తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ ఏడాది ఖర్చులు కూడా రాని పరిస్థితులున్నాయని ఆవేదన చెందుతున్నారు. దీంతో ఆ భూముల్లో ఇతర పంటలు సాగు చేసుకోక తప్పదని రైతులు తెలుపుతున్నారు. బ్యాక్‌వాటర్ కారణంగా నష్టపోయిన పంటలకు ప్రభుత్వం పరిహారం ఇవ్వాలని బాధిత రైతులు డిమాండ్ చేస్తున్నారు.

ఐదెకరాలు మునిగింది..

మడప తిరుపతి, రైతు నందిగాం



ఈ ఏడాది ఐదెకరాల్లో పత్తిపంట సాగుచేశా. ఇప్పటివరకు సాగుకోసం వేల రూపాయలు పెట్టుబడి పెట్టాను. ప్రాణహిత వరదతో బ్యాక్‌వాటర్ కారణంగా ఐదెకరాల పత్తిపంట మొత్తం నీట మునిగింది. దీంతో తీవ్రంగా నష్టపోయాను. ఉన్న డబ్బంతా సాగు కోసం ఖర్చు చేయగా మళ్లీ ఎక్కడి నుంచి తెచ్చేది.

ప్రభుత్వం ఆదుకోవాలి..

లంగారి భూపతి, రైతు



ప్రాణహిత వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకో వాలి. ప్రతిఏటా వరదలతో పంటలకు నష్టం జరుగుతున్నా ప్రభుత్వం ఎలాంటి పరి హారం ఇవ్వడం లేదు. అధికారులు స్పందించి పంటనష్టానికి పరిహారం అందజేయాలి.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్


కెరమెరిలో మొక్కలు నాటుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

కెరమెరి, జూలై 27: వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుడా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం ఆయన మండల కేంద్రంలోని పీహెచ్‌సీని తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ రోగులకు అందుతున్న వైద్యంపై చికిత్సపొందుతున్న వారిని అడిగి తెలుసుకున్నారు. విషజ్వరాలతోపాటు డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా, తదితర వ్యాధులు సోకకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. మారుమూల గ్రామాలపై ప్రత్యేకదృష్టి సారించాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

మొక్కలునాటి సంరక్షించాలి..

మొక్కలను నాటి సంరక్షించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం దనోర ఎంపీపీఎస్ ఉర్దూపాఠశాలలో జరిగిన అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం వనమహోత్సవంలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలునాటారు. నాటిన ప్రతిమొక్కను సంరక్షించాలని, మొక్కలతోనే పర్యావరణ సమతుల్యత ఉంటుందన్నారు. ఆయనవెంట డీఎంహెచ్‌వో తుకారాంబట్, డీపీవో భిక్ష పతి, ఎంపీడీవో అంజద్‌పాషా, తహసీల్దార్ దత్తుప్రసాద్, ఎంఎన్ ప్రకాష్, డాక్టర్ క్రాంతికిరణ్, అటవీ శాఖాధికారులున్నారు.

గిరిజన ఆశ్రమ పాఠశాలలో వైద్యశిబిరం


వాంకిడిలో విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

వాంకిడి, జూలై 27: వాంకిడి మండలంలోని బంబార గిరిజన ఆశ్రమ పాఠశాల, చౌపన్‌గూడ, కోలాం గిరిజన ప్రాథమిక పాఠశాలలో శనివారం వైద్య శిబిరాలు నిర్వమించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీచేశారు. వర్షాకాలంలో ప్రబలే వ్యాధుల పట్లజాగ్రత్తగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఈవో రవిదాస్, హెచ్ఎంలు వెంకట్రావు, దౌలత్‌రవు, వైద్య సిబ్బంది ఉన్నారు.

కీమానాయక్ తండాలో..

లింగాపూర్: మండలంలోని కీమానాయక్ తండాలో వైద్యశిబిరం నిర్వహించి 87మందికి వైద్యం అందించామని గిన్నెధరి పీహె చ్‌సీ హెల్త్ సూపర్‌వైజర్ జాదవ్ రమేశ్ తెలిపారు. వర్షాకాలం గ్రామాల్లోని ప్రజలువ్యాధుల బారిన పడకుండా ముందుజాగ్రతలో భాగంగా పైఅధికారుల ఆదేశాలమేరకు వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. వారివెంట ఏఎన్ఎం సంతోషి,ఈశ్వర్, పరశురాం ఉన్నారు.

ప్రభుత్వ కళాశాలకు వాటర్ ప్లాంట్ వితరణ

వాంకిడి, జూలై 27: వాంకిడి ప్రభుత్వజూనియర్ కళాశాల విద్యార్థులకు మంచినీరు అందించేందుకు శనివారం విద్యాధన్‌ట్రస్ట్ సభ్యులు రెండు ఆర్వో ప్లాంట్లు వితరణ చేశారు. ఈ సందర్భంగా ప్లాంట్లను ప్రారంభించిన అనంతరం ప్రిన్సిపాల్ సంపత్‌కుమార్ ట్రస్ట్‌సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్‌ఆర్గనైజర్ సతీష్, వీవో చంద్రయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

దస్నాపూర్‌లో మొక్కల పంపిణీ

ఆసిఫాబాద్, జూలై 27: వనమహోత్సవంలో భాగంగా జిల్లాకేంద్రంలోని దస్నాపూర్‌లో శనివారం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఇంటింటికి ఆరుమొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కమిషనర్ భుజంగరావు, సిబ్బంది సంతోష్, ఉదయ్, ఈజీఎస్ సిబ్బంది అనిల్ పాల్గొన్నారు.

'మాదకద్రవ్యాలను అరికడుదాం'

వాంకిడి, జూలై 27: మాదకద్రవ్యాలను నిర్మూలించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి ఎస్సై సాగర్ అన్నారు. శనివారం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన మాదకద్రవ్యాలను అరికడుదాం-సమాజాన్ని కాపాడుదాం- యువతను చైతన్య పర్చుదామని చేపడుతున్న అవగాహన సదస్సు పోస్టర్లను విడుదలచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువతను మత్తులో ముంచి చిత్తుచేసే గంజాయి, డ్రగ్స్‌అక్రమ వినియోగానికి అడ్డుకట్ట వేయాలన్నారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు నిఖిల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నేర నియంత్రణలో డయల్ 100 పాత్ర ముఖ్యం: ఏఎస్పీ


మాట్లాడుతున్న ఏఎస్పీ ప్రభాకర్‌రావు

ఆసిఫాబాద్, జూలై 27: నేర నియంత్రణలో డయల్100, సిబ్బంది పాత్రఎంతో ముఖ్యమని ఏఎస్పీ ఆర్ ప్రభాకర్‌రావు అన్నారు. శనివారం డయల్ 100పై జిల్లాలోని ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌హెచ్‌వోలు, బ్లూకోల్ట్, పెట్రోకార్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి పోలీసు స్టేషన్‌లో డయల్100,112 ద్వారా వచ్చిన కాల్స్‌కి బ్లూకోల్ట్ సిబ్బంది వీలైనంత త్వరగా స్పందించి ఘటన స్థలానికి చేరుకోవడం ద్వారా నేర తీవ్రతను తగ్గించవచ్చన్నారు. డయల్100 ద్వారా వచ్చినకాల్స్‌కి సత్వరమే స్పందించి చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు. బ్లూకోల్ట్, పెట్రోకార్ సిబ్బంది నిరంతరంగస్తీ నిర్వహించాలన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, ఆత్యాశకుపోయి అనవసర లింకులను ఓపెన్ చేయకూడదన్నారు. ఆన్‌లైన్‌లో అపరిచితవ్యక్తులతో పరిచయాలకు దూరంగా ఉండాలన్నారు. సైబర్‌నేరాలకు గురైతే వెంటనే 1930కి కాల్‌చేసి, లేదా సైబర్‌క్రైంపోర్టల్‌లో ఫిర్యాదుచేయాలని సూచించారు. అనంతరం దర్పన్ యాప్‌గురించి వివరించారు. తప్పిపోయిన పిల్లలు, అన్‌నోన్ డెడ్‌బాడీస్ అందులో అప్‌లోడ్ చేయాలని తెలియజేశారు.

వివేకానందలో ఘనంగా ఫ్రెషర్స్ డే



డ్యాన్సులు చేస్తున్న విద్యార్థినులు

కాగజ్‌నగర్, జూలై 27: పట్టణంలోని వివేకనందా జూనియర్ కళాశాలో శనివారం ఫ్రెషర్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులందరికీ మెమోంటోలను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ హనుక్,సిబ్బంది, విద్యార్థులుపాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన డ్యాన్సులు ఆకట్టుకున్నాయి.

వెలవెలబోయిన వారసంత

సిర్పూర్(టి), జూలై 27: తొమ్మిది రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో శనివారం మండలంలో జరిగిన వారసంత వెలవెలబోయింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు ముసురువర్షం ఉండడంతో ప్రజలు రాక చిరువ్యాపారులు ఇబ్బందులుపడ్డారు. వారసంతలో సరైన డ్రైయినేజీ లేకపోవడంతో వర్షపు నీరునిలిచి సంత బురదమయంగా మారగా వ్యాపారులు ఇబ్బందులు పడ్డారు.


బురదమయంగా మారిన వారసంత



'బొగ్గు గనుల వేలం పాటలను రద్దు చేయాలి'

మందమర్రిటౌన్, జూలై 27: బొగ్గుగనుల వేలంపాటను రద్దుచేయాలని లేనిపక్షంలో సింగరేణివ్యాప్తంగా పోరాటాలు చేస్తామని సీఐటీయూ మందమర్రి ఏరియా బ్రాంచ్‌కార్యదర్శి వెంకటస్వామి తెలిపారు. శనివారం ఏరియాలోని కేకే5గనిపై నిర్వహించిన గేట్‌మీటింగ్‌లోఆయన మాట్లాడుతూ ఇప్పటికేగనులు మూతపడి ఉపాధిఅవకాశాలు అటకెక్కాయన్నారు. వేలంపాటలను రద్దుచేసి గనులను సింగరేణికే కేటాయించాల న్నారు. సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం సింగరేణి పరిరక్షణ బస్సు యాత్ర ఈనెల29 నుంచి గోలేటినుంచి ప్రారంభమవుతుందన్నారు. యాత్రనుకార్మికులు విజయవంతం చేయాలన్నారు. అనంతరం కార్మికులకు కరపత్రాలను పంపిణీ చేశారు.

'జీవితంలో రక్షణ ఎంతో ముఖ్యమైంది'

శ్రీరాంపూర్, జూలై 27: ప్రతివ్యక్తిజీవితంలో రక్షణ ఎంతో ముఖ్యమైందని కార్పొరేట్ డీజీఎం(రక్షణ) గోపాల్‌రాజు అన్నారు. శనివారం ఆయన శ్రీరాంపూర్ ఓసీపీని తనిఖీ చేశారు. అనంతరం ఉద్యోగులతో మాట్లాడారు. పనిస్థలాల్లో స్వీయరక్షణ పాటిస్తే కుటుంబ రక్షణ సాధ్యమవుతుందని తెలిపారు. ప్రతిఉద్యోగి ఇంటి నుంచే యూనిఫాం, టోపీ, బూట్లు ధరించి విధులకు వచ్చినట్లయితే మార్గదర్శకంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్‌అధికారి శ్రీనివాస్, కాలరీ మేనేజర్ బ్రహ్మాజీరావు, ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి మోతె లచ్చన్న, అధికారుల సంఘం నాయకుడు, తదితరులు పాల్గొన్నారు.

లాభాల వాటా ప్రకటించాలి: సీఐటీయూ

శ్రీరాంపూర్, జూలై 27: సింగరేణి సంస్థ లాభాల వాటా ప్రకటించాలని సీఐటీయూ అధ్యక్ష, కార్యదర్శులు గుల్ల బాలాజీ, అంబాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. 35శాతం లాభాల వాటా ఇవ్వాలన్నారు. ఆయా సమస్యలు పరిష్కరించి, కార్మికులకు న్యాయం చేయాలని కోరుతూ ఈనెల 29నుంచి సీపీఎం ఆధ్వర్యంలో సింగరేణి పరిరక్షణ బస్సు యాత్ర ప్రారంభమవుతుందన్నారు. బెల్లంపల్లి నుంచి ప్రారంభమయ్యే యాత్ర అన్ని ఏరియాల్లో తిరుగుతూ కొత్తగూడెంలో ముగుస్తుందన్నారు. ఈయాత్ర 30న శ్రీరాంపూర్ ఏరియాలో పయణిస్తుందని కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో బ్రాంచ్‌నాయకులు వెంగల కుమారస్వామి, కస్తూరి చంద్రశేఖర్, శైల శ్రీనివాస్, పెరుక సదానందం, మేల్లం శ్రీధర్, కొమ్ము ప్రవీణ్ పాల్గొన్నారు.

'పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల కృషి అభినందనీయం'

శ్రీరాంపూర్, జూలై 27: పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల కృషి అభినందనీయమని శ్రీరాంపూర్ ఏరియా జీఎం బి సంజీవరెడ్డి అన్నారు. ఎకో క్లబ్ యాక్టివిటీస్‌లో భాగంగా నస్పూర్‌లోని కార్మెల్‌కాన్వెంట్ విద్యార్థులు సిద్ధంచేసిన 5వేలవిత్తన బంతులను జీఎం కార్యాలయం ఎదుటఉన్న కేంద్రనర్సరీలో జీఎంకు అందజేశారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే పర్యావరణం గురించి ఆలోచించడం అభినందనీయమ న్నారు. సేకరించిన విత్తన బంతులను శ్రీరాంపూర్ ఏరియాలో ఉన్న గనుల ఓబీ డంపులపై చల్లడానికి వినియోగిస్తామని పేర్కొన్నారు. ఈ బంతులలో చింత, నేరేడు, పనస, ఇతర రకాల విత్తనాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో అటవీమేనేజర్ రమణా రెడ్డి, పర్యావరణ అధికారి హన్మాన్‌గౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'ఐఎన్‌టీయూసీ ఆరోపణలు అర్థరహితం'

కాసిపేట, జూలై 27: ఐఎన్‌టీయూసీ నాయకులు చేసిన ఆరోపణలు అర్థరహితంగా ఉన్నాయని ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్‌కార్యదర్శి దాగం మల్లేష్ అన్నారు. శనివారం కాసిపేట గనిపై ఆయన మాట్లాడుతూ ఐఎన్‌టీయూసీ నాయకుడు దేవి భూమయ్య చేస్తున్న ఇలాంటి విధానాలను మానుకోవాలన్నారు. సమావేశంలో గని పిట్‌కార్యదర్శి మీనుగు లక్ష్మీనారాయణ, నాయకులు చొప్పరిశ్రీహరి, రాజేందర్, రంజిత్‌కుమార్, కోళ్ల కమలాకర్, సంపత్, రవీందర్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

రోడ్లు ఇలా.. నడిచేది ఎలా?


పెంచికలపేట: బురదమయంగా మారిన జైహింద్‌పూర్ రోడ్డు

పెంచికలపేట, జూలై 27: మండలంలోని పలుగ్రామాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు అంతర్గత రోడ్లపై వర్షపు నీరు చేరి అధ్వానంగా తయారయ్యాయి. మరికొన్ని గ్రామాల్లో రోడ్లు బురదమయంగా మారి అడుగుతీసి అడుగు వేయలేని పరిస్థితులు నెలకొన్నాయి. జైహింద్‌పూర్, గుంట్ల పేట, దరోగపల్లి, మెరెగూడ, ఎల్లూరు తదితర గ్రామాల్లో రోడ్లన్నీ బురదమయంగా మారాయి. మురళీగూడ, జిల్లెడ గ్రామాల ప్రధానరహదారులు వర్షాలకు కోతకు గురైంది. దీంతో ప్రజలు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత శాఖాధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

బురదమయంగా చిత్తకర్ర రోడ్డు

జైనూర్: వర్షాలకు మండలంలోని చిత్తకర్ర, తాడిలొద్ది, కిషన్ నాయక్ తండావాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శనివారం ఆయాగ్రామాల ప్రజలు నిత్యావసరసరకుల కోసం మండల కేంద్రానికి వచ్చారు. అనంతరం తిరుగుప్రయాణంలో వర్షం పుంజుకోవడంతో వారు ప్రయాణిస్తున్న ఆటో చిత్తకర్ర రోడ్డుపై బురదలో ఇరుక్కుపోయింది. అనంతరంవారు అనేక వ్యయప్రయాసలకు ఓర్చి స్వగ్రామాలకు చేరుకున్నారు. అధికారులు స్పందించి మట్టిరోడ్డును..బీటీరోడ్డుగా మార్చాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.


పెంచికలపేట: కోతకు గురైన మురళీగూడ రోడ్డు


జైనూరు: బురదలో కష్టం మీద వస్తున్న ఆటో



దోమల నివారణ మందు పిచికారి

మందమర్రిరూరల్, జూలై 27: మండలంలోని పలు వసతి గృహాల్లో శనివారం మండల వైద్యాధికారి రమేశ్ సిబ్బంది చేత ఏసీఎం దోమల నివారణ మందులను పిచికారి చేయించారు. వైద్యాధికారి మాట్లాడుతూ వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలని, పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో గంగాధర్, సబ్ యూనిట్ అధికారి నాందేవ్, సూపర్ వైజర్ విజయ, మధుసూదన్, రమేష్, శ్రీధర్, ఏఎన్ఎంలు సుశీల, శంకరమ్మ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

వర్షాలకు కూలిన ఇంటి గోడలు

భీమారం, జూలై 27: కురుస్తున్న వర్షాలకు మండలంలోని మద్దికల్ గ్రామంలోని దళితవాడలోని దుర్గం రోశయ్య,చింతల బానక్క, బచ్చల కొమురక్కలకు చెందిన మూడు ఇళ్ల గోడలు శనివారం కూలిపోయాయి. భారీ వర్షానికి గోడలు నాని కూలిపోయాయని బాధితులు తెలిపారు.

రోడ్డుకు మరమ్మతులు

కన్నెపల్లి, జూలై 27: కన్నెపల్లిలోని బస్టాండ్ నుంచి సబ్‌స్టేషన్ వరకున్న రోడ్డు వర్షాలకు గుంతల మయం కాగా శనివారం మాజీ ఉప సర్పంచు గడ్డల వెంకటేష్ కంకర పోసి పూడ్చివేయించారు. దీంతో వాహనదారులు అయనకు కృతజ్ఞతలు తెలిపారు.

వరద నీటిని తొలగించాలి


మందమర్రిరూరల్, జూలై 27: వర్షాలకు పత్తి చేన్లలో చేరిన నీటిని తొలగించాలని ఏఈవో ముత్యం తిరుపతి రైతులకు సూచించారు. పొన్నారం, ఆదిల్‌పేట గ్రామాల్లోని పత్తి చేన్లను శనివారం పరిశీలించారు.

బదిలీపై వెళ్తున్న అధికారికి సన్మానం

మంచిర్యాల కలెక్టరేట్, జూలై 27: జిల్లా స్త్రీ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి కె. చిన్నయ్య భూపాలపల్లి జిల్లా సంక్షేమాధికారిగా బదిలీపై వెళ్తున్న సందర్భంగా శనివారం కలెక్టరేట్ లో కలెక్టర్ కుమార్ దీపక్ ఘనంగా సన్మానించారు. చిన్నయ్య సేవలు అభినందనీయమని కొనియా డారు. జిల్లా ఇన్‌చార్జీ సంక్షేమాధికారిగా బెల్లంపల్లి సీడీపీవో ఉమాదే విని నియమించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

గోదావరి నదిలో కొట్టుకొచ్చిన మృతదేహం

మంచిర్యాల అర్బన్, జూలై 27: పట్టణంలోని గోదావరి నదిలో శనివారం ఓ గుర్తు తెలియని మృతదేహం కొట్టుకువచ్చినట్లు పట్టణ ఎస్సై ప్రశాంత్ తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. నదిలో మృతదేహం కొట్టుకుపోతుందన్న సమాచారం మేరకు పోలీసులు అక్కడికి చేరుకున్నారు. మృతదేహాన్ని జాలర్ల సహాయంతో తీయించే ప్రయత్నం చేయగా రైల్వే బ్రిడ్జి కింద గల చెట్లపొదల్లో ఇరుక్కుపోయి బయటకు తీయలేక పోయారు. చికటిగా ఉండడంతో పోలీసులు వెనుదిరిగారు. కాగా నాలుగు రోజుల క్రితం పాత మంచిర్యాలకు చెందిన ఓ మహిళ అదృశ్యమైందని, ఈ మృతదేహం ఆమెదే అయి ఉండవచ్చని భావిస్తున్నామని ఎస్సై తెలిపారు.



















నిరుపయోగంగా డబుల్ బెడ్‌రూం ఇళ్లు



మందమర్రిలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లు

మందమర్రి టౌన్, జూలై 27: నిరుపేదలకు గృహ వసతి కోసం గత ప్రభుత్వం 30 కోట్ల నిధులతో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిరుపయోగంగా మారాయి. ఆ గృహాల చుట్టు పిచ్చి మొక్కలు మొలిచి పాడుపడ్డ గృహాల్లా మారిపోయాయి. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం సమీ పంలో 30 ఎకరాల్లో 560 ఇళ్లు నిర్మించారు. దీనిలో 450కి పైగా పూర్త య్యాయి. మిగిలినవి 90శాతం పూర్తి చేశారు. గత ఏడాది అక్టోబరు 1న అప్పటి ఐటీ శాఖ మంత్రి కేటీఆర్, మాజీ ప్రభుత్వ విప్ బాల్క సుమన్‌లు వీటిని ప్రారంభించారు. త్వరలోనే పంపిణీ చేయనున్నామని వా రు ప్రకటించారు. గత సంవత్సరం నవంబరులో సార్వత్రిక ఎన్నికలు జరగ డం, బీఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోవడంతో ఈ గృహాలు పంపిణికి నోచు కోలే ు. ఎవరూ పట్టించుకోక పోవడంతో రాత్రి వేళల్లో మందుబాబులకు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారాయి. ఇప్పటికైనా ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇళ్లు పేదలకు కేటాయించాలని కోరుతున్నారు.

ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు

- పీసీసీ అధికార ప్రతినిధి చిట్ల సత్యనారాయణ

ఏసీసీ, జూలై 27: మంచిర్యాల నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావుపై అసత్య ఆరోపణలు చేస్తున్నాడని కాంగ్రెస్ నాయకులు అన్నారు. జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు హాలులో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో పీసీసీ అధికార ప్రతినిధి చిట్ల సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి, పట్టణాధ్యక్షుడు తూముల నరేష్ మాట్లాడారు. రఘునాథ్ టూరిస్టుగా అమెరికా నుంచి వచ్చి అప్పుడప్పుడు మంచిర్యాల నియోజకవర్గంలో పర్యటిస్తే అభివృద్ధి ఎక్కడ జరుగుతుందో ఎలా తెలుస్తుందని ప్రశ్నించారు. రాష్ట్ర బడ్జెట్‌లో మంచిర్యాలకు రూ. 300 కోట్ల పైచిలుకు నిధులు కేటాయించినా రఘునాథ్ నిధులు రాలేదని ప్రజలను పక్కదారి పట్టించే కుట్రలు చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో గోదావరి, రాళ్లవా గు, తోళ్లవాగులకు కరకట్టల నిర్మాణం, ఎత్తిపోతల పథకాలకు ప్రత్యేక నిధులు తెచ్చిన ఘనత ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావుకే దక్కుతుందన్నారు. ఇప్పటికే రెండు సార్లు ఎమ్మెల్యేగా ఓటమి చవిచూసిన రఘునాథ్ తప్పుడు ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. చేతనైతే ఢిల్లీకి వెళ్లి సింగరేణి కార్మికులకు ఆదాయపు పన్ను మినహాయింపు ఇప్పించాలని, కేంద్రం నుంచి నిధులు తీసుకురావడానికి కృషి చేయాలన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పనిచేస్తున్న ప్రేమ్‌సాగర్‌రావు దుష్ప్రచారం చేయడం తగదన్నారు. ఈ సమావేశంలో నస్పూర్ మున్సిపల్ చైర్మన్ సుర్మిళ్ల వేణు, వేముల సంజీవ్, హేమలత, రజిత తదితరులు పాల్గొన్నారు.

హాజీపూర్: ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు అసత్యపు ఆరోపణలు చేస్తే సహించేది లేదని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తోట రవి అన్నారు. శనివారం హాజీపూర్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో మాజీ ఎంపీటీసీలు డేగ బాపు, ఒడ్డె బాలరాజు, కర్ణమామిడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ సత్తయ్య, మంచిర్యాల సహకార సంఘం వైస్ చైర్మన్ శ్రీనివాస్, మాజీ సర్పంచులు మహేందర్, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

దండేపల్లి: తమ పార్టీ ఎమ్మెల్యేతో పాటు, కాంగ్రెస్ పార్టీ నాయకులపై బీజేపీ నాయకులు చేస్తున్న ఆరోపణలు అసత్యమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గడ్డం త్రిమూర్తి అన్నారు. శనివారం మండలం ముత్యంపేటలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరులతో మాట్లాడారు. మండలంలోని కొర్విచెల్మ గ్రామంలో ఉపాధిహామీ పథకం ద్వారా మంజూరైన నిధులను కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వాహా చేశారని చెప్పడం అబద్ధమన్నారు. సమావేశంలో పార్టీ మండలాధ్యక్షుడు అక్కల వెంకటేశ్వర్లు, నాయకులు ముత్యాల శ్రీనివాస్, కొంగల నవీన్, ఆకుల దుర్గా ప్రసాద్, ఆకుల రాజేందర్, వెంగళరావు, ముద్దసాని వేణు, ముత్తె వెంకటేశ్, చిట్ల రమణ, అంబటిపల్లి రవి, బండ రాకేష్, సిహెచ్. రాజేశ్, మురళి, నగేష్, తదితరులు పాల్గొన్నారు.



మంచిర్యాలలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

వన్య ప్రాణిని కాపాడిన అధికారులు



అధికారులు కాపాడిన చుక్కల దుప్పి

జన్నారం, జూలై 27: కవ్వాల టైగర్ జోన్‌లోని జన్నారం డివిజన్‌లో గల తపాలపూర్ రేంజ్ పరిధిలోని మహమ్మదాబాద్ వద్ద సబ్ కెనాల్ కాలువలో కొట్టుకుపోతున్న చుక్కల జింకపిల్లను శనివారం సెక్షన్ అధికారి వహీదాపర్వీన్, బీట్ అధికారి లక్ష్మీపతి, బేస్ క్యాంపు సిబ్బంది కాపాడారు. అటవీ ప్రాంతంలో వదిలిపెట్టినట్లు ఎఫ్ఆర్‌వో సుష్మారావు తెలిపారు.

30న ఆశా వర్కర్ల 'చలో హైదరాబాద్'

నస్పూర్, జూలై 27: అసెంబ్లీలో సమావేశాల్లో ఆశా వర్కర్ల సమస్యలపై చర్చించి పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 30న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని ఆశా వర్కర్స్ యూనియన్(సీఐటీయు) చేపట్టిందని యూనియన్ నాయకులు తెలిపారు. ఇందులో భాగంగా కలెక్టర్ కుమార్ దీపక్, డీఎం హెచ్‌వో కార్యాలయ సూపరిండెంట్‌లకు శనివారం యూనియన్ నాయకులు వినతి పత్రాలు అందించారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లా నుంచి తాము ధర్నాలో పాల్గొనేందుకు వెళ్లుతున్నామని యూని యన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సమ్మక్క, శోభ, కమిటీ సభ్యురాలు పద్మ తెలిపారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున ఆశా వర్కర్లు

స్వగ్రామానికి చేరిన మృతదేహం



వెంకటేష్(ఫైల్)

దండేపల్లి, జూలై 27: దండేపల్లి మండలం కొత్త మామిడిపల్లి గ్రామానికి చెందిన గల్ఫ్ కార్మికుడు పత్తిపాక వెంకటేష్(41) మృతదేహాన్ని శనివారం ఇంటికి చేర్చారు. ఈనెల 8న సౌదీ అరేబియాలో వెంకటేష్ బ్రెయిన్‌డెడ్‌తో మృతి చెందాడు. తోటి కార్మికులు కుటుం బసభ్యులకు సమాచారం అందించారు. అక్క డి గల్ఫ్ కార్మికులు పని చేసే కంపెనీ సహాయంతో 19 రోజులకు పత్తిపాక వెంకటేష్ మృతదేహాన్ని శనివారం తెల్లవారు జామున కొత్త మామిడిపల్లికి చేర్చారు. దీంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. వెంకటేష్‌కు భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. వెంకటేష్‌కు కొడు కులు లేక పోవడంతో కూతురే తండ్రికి అంత్యక్రియలు నిర్వహిం చింది.

ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డివిజన్ వైద్య ఆరోగ్య అధికారి

వేమనపల్లి, జూలై 27: వేమనపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం బెల్లం పల్లి డివిజన్ వైద్య ఆరోగ్య అధికారి సుధాకర్‌నాయక్ తనిఖీ చేశారు. విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున మండలంలోని లోతట్టు గ్రామాలకు చెందిన గర్భిణీలకు వైద్య పర మైన సమస్యలు ఎదురుకాకుండా చూడాలని సూచించారు. మందులు అందుబాటులో ఉంచుకోవాలని, ఆశా కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫీవర్ సర్వే చేయాలని, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.. కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాజారెడ్డి, బాపు, లింగన్న, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

విషాహారం తిని గొర్రె, ఐదు కోళ్లు మృతి

భీమారం, జూలై 27 : మండలంలోని కొత్తపల్లి గ్రామంలో విషాహారం తిని శనివారం గొర్రె, ఐదు కోళ్లు, కుక్క మృతి చెందాయి. ఎస్ఐ రాములు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తపల్లి గ్రామానికి చెందిన ఉడుత పోసక్క తన ఇంటి వద్ద కోళ్లు, గొర్రెలు, కుక్కను పెంచుకుంటుంది. ఇదే గ్రామానికి చెందిన బందం సురేందర్‌రెడ్డి పోసక్క పెంపుడు జంతువులను హతమార్చాలనే ఉద్దేశ్యంతో తన ఇంటి సమీపంలో విషం కలిపిన బియ్యం పెట్టాడు. అవి తిన్న ఒక కుక్క, గొర్రె, ఐదు కోళ్లు మృతిచెందాయి. బాధిత మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

వేమనపల్లి, జూలై 27: నేరాల నియంత్రణకు గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం గ్రామస్తులు సహకరించాలని నీల్వాయి ఎస్ఐ శ్యామ్‌పటేల్ కోరారు. మండలంలోని కేతనపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి పోలీసులు పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకు న్నటయితే నేరాల తగ్గుముఖం పడతాయని చెప్పారు. విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడకుండా మంచి క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. ఏమైనా సమస్యలుంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. అత్యవసర సమయాల్లో డయల్ 100కు సమాచారం అందించాలని తెలిపారు.

పాఠశాలల్లో బోనాలు

ఏసీసీ, జూలై 27: మంచిర్యాల పట్టణంలోని లక్ష్మీనగర్ బ్రాంచ్ శ్రీచైతన్య పాఠశాలలో శనివారం బోనా ల వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. ప్రధానోపాధ్యాయుడు అయూబ్ విద్యార్థులకు పండగ ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో డీన్ ప్రియాంక, అనగమాత, కృష్ణవేణి పాల్గొన్నారు.

దండేపల్లి: గుడిరేవు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలో విద్యార్థులు, ఉపాధ్యాయులు బోనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల వేషధారణలు ఆకట్టుకు న్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బొలిశెట్టి బుచ్చన్న, ఉపాధ్యాయురాలు కల్పన పాల్గొన్నారు.

కాసిపేట: మండలంలోని ధర్మారావుపేట జిల్లాపరిషత్ పాఠశాలలో బోనాలు నిర్వహించారు. కార్యక్ర మంలో ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ నాయక్, ఉపా ధ్యాయులు పాల్గొన్నారు. కాగా ముత్యంపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వరస్వామి, ఉపాధ్యాయులు పుష్పలత, బండ శాంకరి, కృష్ణగోపాల్‌రావు, జ్యోతి , మాధవీలత విద్యార్థులు పాల్గొన్నారు.

మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ

కాసిపేట, జూలై 27: మొక్కల పెంపకం ద్వారానే పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని సోమగూడెం చల్ల మల్లన్న, పోచమ్మ దేవాలయాల ఆలయ కమిటీ అధ్య క్షులు అడప పాపయ్య అన్నారు. ఆలయాల్లో ప్రత్యేక శని వారం పూజలు చేసి ఆలయ పరిసరాల్లో మొక్కలు నా టారు. కార్యక్రమంలో దుర్గం గోపాల్, దూడం మహేష్, రాంచందర్, శ్రీనివాస్, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై నిలిచిన నీరు.. కాలనీవాసుల నిరసన



వరద నీటిలో నిలబడి నిరసన తెలియజేస్తున్న కాలనీవాసులు

భీమారం, జూలై 27: మండల కేంద్రంలోని బంజారాకాలనీలో నీరు రోడ్డుపై నిలిచిపోవడంతో స్థానికులు నివారం రోడ్డుపై ఉన్న నీటిలో దిగి నిరసన తెలిపారు. పలువురు మాట్లాడుతూ డ్రైనేజీ సరిగ్గా లేకపోవడంతో నీరు రోడ్డుపైకి చేరిందని, మోకాలు లోతు నీరు ఉండడంతో రాకపోలకు ఇబ్బందిగా మారిందన్నారు. నీరు నిల్వ ఉండడంతోదోమలు వృద్ధి చెందుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరించాలని కోరారు.

ప్రారంభమైన రాకపోకలు

వేమనపల్లి, జూలై 27: ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కొద్దిగా తగ్గుముఖం పట్టడంతో వేమనపల్లి సరిహద్దు గుండా ప్రవహిస్తున్న ప్రాణహిత నదికి వరద తగ్గింది. దీంతో రోడ్లపై ప్రవహించే నది బ్యాక్ వాటర్ తగ్గుముఖం పట్టడంతో వేమనపల్లి నుంచి కల్లెంపల్లి రోడ్డు మార్గంలో శనివారం నుంచి రాకపోకలు ప్రారంభమయ్యాయి. అలాగే ముల్కలపేట నుంచి రాచర్లకు వెళ్లే రూట్‌లో కూడా నది బ్యాక్ వాటర్ తగ్గడంతో ఈ గ్రామానికి కూడా రాకపోకలు ప్రారంభమాయ్యయి. వారం రోజుల నుంచి ప్రాణహిత నది బ్యాక్ వాటర్‌లో మగ్గుతున్నపత్తి చేలు ఇప్పుడిప్పుడే బయట పడుతున్నాయి. పంటలను నష్టపోయామని, ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.



వరద తగ్గుముఖం పట్టడంతో బయటపడిన రోడ్డు

వర్షం, వాగులు.. పెళ్లిబృందానికి తిప్పలు



కష్టం మీద వాగు దాటుతున్న పెళ్లి బృందం

దహెగాం, జూలై 27: వర్షాలు కురుస్తుండడంతో వాగులు, ఒర్రెలు పొంగి పొర్లడంతో ఓ పెళ్లి బృందం ఇబ్బందులు పడింది. మండలంలోని కోత్మీర్ గ్రామ పంచాయతీ జెండాగూడ గ్రామానికి చెందిన యువతి వివాహానికి పలువురు వెళ్లారు. ఈక్రమంలో జెండాగూడలో అమ్మాయి తరపున బంధువులు ఒర్రెను దాటడానికి చాలా ఇబ్బందులు పడ్డారు. వృద్ధులను చేతులు పట్టి, చిన్నారులను భుజాలపై ఎత్తుకొని ఒర్రెను దాటించి పెళ్లికోసం బెజ్జూరు మండలంలోని సలుగుపల్లి గ్రామానికి చెందిన వరుడి ఇంటికి చేరుకున్నారు.

పాఠశాలలో గోరింటాకు సందడి

తిర్యాణి, జూలై 27: మండలకేంద్రంలోని శ్రీమేధా విద్యానికేతన్ పాఠశాలలో ఆషాడమాసంను పురస్కరించుకుని శనివారం విద్యార్థులు గోరింటాకు పెట్టుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సందీప్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లాలో 11.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు

ఆసిఫాబాద్, జూలై 27: జిల్లాలో శనివారం 11.3మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయింది. అత్యధికంగా ఆసిఫాబాద్‌లో 20.2మిల్లీమీటర్లు, అత్యల్పంగా చింతలమానేపల్లిలో 4.2మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. మిగితా మండలాలైన రెబ్బెనలో 18.2మిల్లీమీటర్లు, కాగజ్‌నగర్‌లో14.8, లింగాపూర్‌లో14.2, కెరమెరిలో12.4, దహెగాంలో 12, తిర్యాణి, బెజ్జూరులలో 11.4, సిర్పూర్(యు) 11.2, జైనూరులో 10, పెంచికలపేటలో8.6, సిర్పూర్(టి)లో8.2, కౌటాలలో7.6, వాంకిడిలో 5.6మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

నష్టపోయిన పంటలకు పరిహారం చెల్లించాలి



పంటలను పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

బెజ్జూరు, జూలై 27: భారీ వర్షాల కారణంగా ప్రాణహిత పరివాహక ప్రాంతాల్లో నీట మునిగి పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని బీజేపీ నాయకుడు పాల్వాయి సుధాకర్‌రావు డిమాండ్ చేశారు. శనివారం ప్రాణహిత ముంపు గ్రామాలైన తలాయి, తిక్కపల్లి, భీమారం గ్రామాల్లో పర్యటించి కూరగాయలు, సరుకులను పంపిణీ చేశారు. అనంతరం నీట మునిగిన పంటలను పరిశీలించారు. ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలన్నారు. కార్యక్ర మంలో శంకర్, రామయ్య, తిరుపతి, రాజారాం, తిరుపతి పాల్గొన్నారు.

ఎకో అండర్ బ్రిడ్జిని పరిశీలించిన అధికారులు

రెబ్బెన, జూలై 27: గోలేటి అమీన్‌గూడ బీట్‌లో నిర్మించిన ఎకోఅండర్‌బ్రిడ్జిని శనివారం తెలంగాణ స్టేట్ ఫారెస్టు అకాడమీలో శిక్షణ పొందుతున్న 35వ అటవీ బీట్ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా బ్రిడ్జి ఎనిమిల్స్‌కు దోహదపడుతున్న విధానంపై ఇన్‌చార్జీ రేంజ్ అధికారి శ్రీధరాచారి వివరించారు. వీరివెంట శిక్షణ అధికారులు అసిస్టెంట్ కోర్సు డైరెక్టర్ రామ్మోహన్, గోలేటి సెక్షన్ అధికారి సతీష్, బీట్ అధికారి రవి తదితరులున్నారు.



ఎకో బ్రిడ్జి వివరాలు తెలుసుకుంటున్న ఫారెస్టు అకాడమి సిబ్బంది

తగ్గుముఖం పట్టిన ప్రాణహిత వరద

బెజ్జూరు, జూలై 27: ప్రాణహిత వరద, వాగు ప్రవాహం శనివారం తగ్గుముఖం పట్టడంతో జల దిగ్బంధంలో చిక్కుకున్న 12గ్రామాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. వారం రోజులపాటు వంతెన నీటిలో మునిగిపోయి ఉండగా రాకపోకలు స్తంభించాయి. వరద తగ్గుముఖం పట్టడంతో సోమిని, కుశ్నపల్లి, తలాయి, పాపన్నపేట గ్రామాల మధ్య రాకపోకలు ప్రారంభమయ్యాయి. ఆయాగ్రామాల ప్రజలు వివిధ పనుల కోసం బెజ్జూరు మండల కేంద్రానికి వచ్చి వెళ్తున్నారు. వారంనంచి బాహ్యప్రపంచంతో సంబంధాలు పూర్తిగాతగ్గిపోయి నరకయాతన అనుభవించిన గ్రామాలకు దారులు తెరుచుకోవడంతో రాకపోకలు సాగిస్తున్నారు.

చింతలమానేపల్లి: మండలంలో దిందా-కేతిని గ్రామాల మధ్య ఉన్న లోలెవల్ వంతెన పైనుంచి వరదనీరు తగ్గడంతో గ్రామస్థులు నడుచుకుంటూ, పాఠశాల విద్యార్థులు బస్సుల్లో ప్రమాదకరంగా వాగుదాటుతు న్నారు. అయితే శివపల్లి నాయకపుగూడవాగు నీటిప్రవాహంతో ఉధృతంగా ప్రవహిస్తోంది. ప్రాణహిత పరవళ్లు తొక్కుతోంది. ఎగువనుంచి నీరు వస్తున్నదని గ్రామస్థులు పేర్కొం టున్నారు. అధికవర్షాల కారణంగా దెబ్బతిన పత్తి పంటకు ప్రభుత్వం నష్టం అంచనా వేసి పరిహారం ఇవ్వాలని కోరుతున్నారు.



చింతలమానేపల్లి: దిందా వాగు ప్రవాహాన్ని దాటుతున్న గ్రామస్థులు



చింతలమానేపల్లి: దిందా గ్రామస్థులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న పోలీసులు



బెజ్జూరులో వరద ప్రవాహం నుంచి బయట పడ్డ తలాయి- సోమిని మధ్య వంతెన

మానవత్వం చాటుకున్న ఎస్సై..

చింతలమానేపల్లి ఎస్సై నరేష్ రెండుక్వింటాళ్ల కూర గాయలను శనివారం దిందా గ్రామస్థులకు పంపిణీ చేసి మానవత్వం చాటుకున్నారు. అదే విధంగా గ్రామ ప్రజలు ఎవరు కూడా వరద ఉధృతి తగ్గే వరకు బ్రిడ్జి దాటే ప్రయత్నం చేయవద్దని, అత్యవసర పరిస్థితి ఏర్పడితే పోలీసులు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ దివాకర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

అధ్వానంగా అంతర్గత రోడ్లు

● అడుగడుగునా గుంతలు.. ● పట్టించుకోని అధికారులు.. ● ఇబ్బందుల్లో ప్రజలు..



అధ్వానంగా మారిన హనుమాన్ మందిర్ రోడ్డు



బురదమయంగా తయారైన ఇందిరానగర్ రోడ్డు

వాంకిడి, జూలై 27: మండలకేంద్రంలోని పలుకాలనీల్లోని రోడ్లు అధ్వాన్నంగా తయారయ్యాయి. అడుగడునా కంకరతేలి గుంతలు ఏర్పడడంతో ప్రజలు తీవ్రఇబ్బందులకు గురవుతున్నారు. పదిహేను సంవత్సరాల క్రితం నిర్మించిన సీసీరోడ్లు పగుళ్లతేలి కంకరలేచి అడుగడునా గుంతలు పడడంతో ద్విచక్రవాహనం కూడా సక్రమంగా నడవలేని పరిస్థితి ఉంది. మండలకేంద్రంలోని హనుమాన్ మందిర్, శివాలయం, ఇందిరానగర్‌లోని పలురోడ్లు అధ్వాన్నంగా తయారయ్యాయి. పెద్దపెద్ద గుంతలు ఏర్పడడంతో ఈ రోడ్లపై వాహనాలు నడపడం కష్టంగా ఉంది. కురుస్తున్న వర్షాలకు రోడ్లు గుంతలతో, బురదతో నడవలేని పరిస్థితి ఉంది. సీసీ రోడ్లు ఉన్నాయన్న మాటేతప్ప ఈ రోడ్లతో పడుతున్న కష్టాలు వర్ణనాతీతం. వర్షాకాలంలో రోడ్లపై ఏర్పడ్డగుంతల్లో నీరు నిల్వఉండడంతో ద్విచక్రవాహనాలు గుంతల్లో పడి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని ప్రజలు ఆందోళనకు చెందుతున్నారు. ప్రభుత్వం అంతర్గతరోడ్ల నిర్మాణాలకు ఎన్ఆర్ ఈజీఎస్‌తోపాటు ఇతర నిధులు విడుదల చేస్తున్నా మండలకేంద్రంలోని రోడ్ల మరమ్మతులకు నిధులు మంజూరు చేయడం లేదు. మండలకేంద్రంలోని సీసీ రోడ్లకు మరమ్మతులు చేయాలనిపలుమార్లు ప్రజాప్రతినిధులకు, గ్రామపంచాయతీ అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోతోందని ప్రజలువాపోతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి మండల కేంద్రంలోని సీసీరోడ్లను మరమ్మతులు చేసి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

● ద్విచక్రవాహనం నడపాలంటే భయంగా ఉంది

- చిందం రాజు, వాంకిడి



మండలకేంద్రంలో అంతర్గతరోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయి. అడుగడునా పెద్దపెద్ద గుంతలు పడి ప్రమాదకరంగా తయారయ్యాయి. ఈ రోడ్లపై ద్విచక్రవాహనంతో వెళ్లా లంటే భయంగా ఉంది. ఎప్పుడు ఏ గుంతలో పడి ప్రమాదం జరుగుతుందో అన్న భయం కలుగుతోంది. అధికారులు సర్పందించి రోడ్లకు మరమ్మతులు చేయాలి.

కూటి కోసం కోటి తిప్పలు



మిఠాయి అమ్ముకుంటున్న రాజస్థానీ యువకుడు

లింగాపూర్, జూలై 27: బడతకడానికి ఎంత దూరమైనా వెళ్లాల్సి వస్తుందనేందుకు ఉదహరణే ఈ చిత్రం. శనివారం లింగాపూర్ మండల కేంద్రంలో ఓ యువకుడు మిఠాయిలు అమ్ముకుంటూ తిరుగుతున్న క్రమంలో 'ఆంధ్రజ్యోతి' కెమెరాకు చిక్కాడు. ఆ యువకుడి పలుకరించగా రాజస్థాన్ నుంచి ఇక్కడికి వచ్చినట్లు తెలిపాడు. కుటుంబ పోషణకోసం ఈ వ్యాపారాన్ని ఎంచుకొని జీవనం సాగిస్తున్నాని పేర్కొన్నాడు.

బురద దారితో విద్యార్థుల అవస్థలు

దహెగాం, జూలై 27: మండలకేంద్రంలోని కొత్తపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అవస్థలు తప్పడంలేదు. విద్యార్థులు పాఠశాలకు చేరుకునే సమయంలో నీటిగుంత ఉండడంతో విద్యుత్‌స్తంభంపై నుంచి నడవాల్సిన పరిస్థితినెలకొంది. అదుపుతప్పితే మురికినీటిలో పడతామని విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మొరంపోసి గుంతను పూడ్చాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.



స్తంభం పైనుంచి నడుస్తూ బురదనీటిని దాటుతున్న విద్యార్థులు





హమాలీవాడలో మెయిన్ రోడ్డుపై నుంచి ప్రవహిస్తున్న వరదనీరు



సీతారామ కాలనీలో ఇళ్ల మధ్యలో నిలిచిన నీరు

భారీ వర్షం

- జలమయమైన కాలనీలు
- జిల్లా కేంద్రంలో ఉప్పొంగిన రాళ్లవాగు
- లోతట్టు ప్రాంతాలకు పొంచి ఉన్న ముప్పు
- ఓసీల్లో బొగ్గు తవ్వకాలకు ఆటంకం
- జలకళను సంతరించుకున్న ఎల్లంపల్లి ప్రాజెక్టు

మంచిర్యాల, జూలై 27 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా శుక్రవారం రాత్రి నుంచి ఏకధాటిగా వర్షం కురుస్తోంది. వర్షం కారణంగా జిల్లా కేంద్రంలోని పలు కాలనీలు జల మయమయ్యాయి. అంతర్గత రోడ్లపై పెద్ద మొత్తంలో వర్షపునీరు ప్రవహించడంతో జనజీవం స్తంభించింది. ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లా కేంద్రంలోని రాళ్ల వాగు ఉప్పొంగి ప్రవహిస్తోంది. మరోవైపు ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి గరిష్ఠ స్థాయిలో నీరు చేరడంతో గేట్లు తెరిచి నీటిని దిగువన గోదా వరిలోకి విడుదల చేసేందుకు సన్నద్ధం అవుతున్నారు. ప్రాజెక్టు గేట్లు తెరిస్తే గోదావరి ఉగ్రరూపం దాల్చే అవకాశాలు ఉన్నాయి. దీంతో రాళ్లవాగు మరింతగా ఉప్పొంగి సమీపంలోని లోతట్టు ప్రాంతాలు ముంపుకు గుర య్యే అవకాశాలు ఉన్నాయి. కాగా చెన్నూరు మండలం కొమ్మెరలో గరిష్ఠంగా 40.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదుకాగా, నస్పూర్ మండ లంలో 29.0 మిల్లీమీటర్లు, జిల్లా కేంద్రంలో 28.5 మిల్లీమీటర్లు, కోటపల్లి మండలం కొల్లూరులో 27.0 మిల్లీమీటర్లు, కాసిపేట మండలం కొండాపూర్‌లో 25.8 మిల్లీమీటర్ల వర్షం కురిసింది.

వారం రోజులుగా నీటిలోనే పంటలు..

తొమ్మిది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లాలో గోదావరి, ప్రాణహిత నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ప్రాణహిత బ్యాక్ వాటర్‌తో జిల్లాలోని కోటపల్లి మండలం వెంచపల్లి, జనగామ, సూపాక, సిర్సా, పుల్లగాం, అన్నారం, వేమనపల్లి మండలంలోని కళ్లెం పల్లి, సుంపుటం, జాజులపేట, వేమనపల్లి, గొర్లపల్లి, ముల్కలపేట, కేత నపల్లి, రాచర్ల గ్రామాల్లోని వేలాది ఎకరాల పత్తి చేలలో వారం రోజులు గా నీరు నిలిచి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. వేమనపల్లి మండలంలోని కొన్నిచోట్ల ప్రాణహిత బ్యాక్ వాటర్ తగ్గుముఖం పట్టడంతో పత్తి చేలలో ఇసుక మేటలు కని పిస్తున్నాయి.

ఓపెన్ కాస్టు గనుల్లో..

వర్షాల కారణంగా జిల్లాలోని శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి సింగరేణి డివిజన్ల లోని ఓపెన్ కాస్టు గనుల్లో బొగ్గు తవ్వకాలు, ఓబీ మట్టి తొలగింపు పనులు నిలిచిపోయాయి. మూడు ఏరియాల్లోని శ్రీరాంపూర్, ఇందారం, రామకృష్ణాపూర్, మందమర్రి, గోలేటి, ఖైరిగూడ ఓసీపీల్లో దాదాపు రూ. 65 కోట్ల విలువైన బొగ్గు ఉత్పత్తికి నష్టం వాటిల్లగా, రూ. 20 కోట్ల విలువైన ఓబీ మట్టి పనులు నిలిచిపోయాయి.

ఏసీసీ: జిల్లా కేంద్రంలో శనివారం భారీ వర్షం కురిసింది. రాళ్లవాగు లోలెవెల్ వంతెనపై నుంచి నీరు ప్రవహించింది. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. పట్టణంలోని పలు లోతట్టు ప్రాంతాల్లో ఇళ్ల మధ్య నీరు నిలిచింది. నాలాలు నిండుగా పారాయి. రోడ్లపై నీరు నిలిచింది. 17వ వార్డు సీతారామ కాలనీ, బృందావన కాలనీలో ఇండ్ల మధ్య పెద్ద మొత్తంలో నీరు నిలిచింది. వర్షం నీటితో పాటు రైల్వే అండర్ బ్రిడ్జి నీళ్లు కూడా ఎలాంటి డ్రైనేజీ నిర్మాణం చేయకుండా 17వ వార్డు వైపు వదలడం వల్ల కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు.

మంచిర్యాల అర్బన్: జిల్లా కేంద్రంలో ఉదయం నుంచి రాత్రి వరకు ముసురు వార కురుస్తోంది. దీంతో పట్టణంలోని పలు కాలనీల్లో వరద నీరు చేరింది. ఆ నీరంతా వరదను తలపిస్తూ లోతట్టు ప్రాంతాలుగా ఉన్న కాలనీల్లో రోడ్లపై ప్రవహిస్తోంది. దీంతో వాహనదారులు, పాద చారులు ఇబ్బందులు పడ్డారు.

చెన్నూరు: పట్టణంలో, మండలంలో శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. వర్షంతో మం డలం, పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. అక్కె పల్లి లోలెవెల్ కాజ్‌వేపై వరద నీరు ప్రవహించడంతో పలు గ్రామా లకు రాకపోకలు నిలిచిపోయాయి. సుద్దాల, కత్తెరసాల, బుద్దారం, సం కారం, పట్టణంలోని బతుకమ్మ వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి.

మందమర్రిటౌన్: మందమర్రిలో శనివారం ఎడతెరిపి లేని వర్షం కురిసింది. స్థానిక పాలచెట్టు ఏరియాలోని మార్కెట్ బురదమయంగా మారడంతో కోల్‌బెల్ట్ రోడ్డుపై వ్యాపారులు కూరగాయలు విక్రయించా రు. స్థానిక ఎంవీటీసీ నుంచి మొదలుకుని కేకే 5 బంగ్లాస్ వరకున్న రోడ్డుపై వరద నీరు ప్రవహించింది. రామన్ కాలనీ రాజన్నవాడ ఫ్లై ఓవర్ సమీపంలోని రోడ్డుపై నీరు నిలిచింది. కేకే 5 గనికి వెళ్లే రోడ్డు కోతకు గురైంది దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.

మందమర్రిరూరల్: మండలంలో ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. పలు గ్రామాల్లోని రోడ్లు బురదమయంగా మారాయి.

బెల్లంపల్లి: పట్టణంలోని కోర్టు ముందున్న పాత మున్సిపల్ కార్యాల యం భవనం కురుస్తున్న వర్షాలకు శనివారం కూలిపోయింది. నూత న మున్సిపల్ కార్యాలయం ప్రారంభించినప్పటి నుంచి గత కొన్నేళ్లుగా ఉపయోగంలో లేదు. భవనం పురాతనమైనది కావడంతో వర్షాలకు కూలి పోయింది. గదులు ఖాళీగా ఉండడంతో ఎలాంటి ఆస్తినష్టం జరగలేదు.

జైపూర్: మండలంలోని టేకు మట్ల, కుందారం వాగులపై ఉన్న లోలెవెల్ వంతెనలు నీట మునిగాయి. దీంతో శనివారం మండలంలోని 8 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. కుందారం, టేకు మట్ల వాగు లు ఉప్పొంగి ప్రవహిస్తుండ డంతో వాహనదారులు లో లెవెల్ వంతెనలపై ప్రయాణా లు చేయవద్దని జైపూర్ 2వ ఎస్ఐ నాగరాజు సూచించారు.

ఎల్లంపల్లికి 13,659 క్యూసెక్కుల నీరు..



కాగా హాజీపూర్ మండలం గుడిపేట సమీపం లోని ఎల్లంపల్లి ప్రాజెక్టు జలకళను సంతరించుకుం ది. కొద్దిరోజుల క్రితం వరకు నీరులేక ఉసూరు మనిపించిన ప్రాజెక్టులోకి పూర్తి స్థాయిలో నీరు చేరడంతో నిండు కుండను తలపిస్తోంది. ఎగువ నుంచి 13,659 క్యూసెక్కుల నీరు చేరుతోంది. ప్రాజెక్టు గరిష్ఠ నీటిమట్టం 148 మీటర్లకు గాను ప్రస్తుతం 147.00 మీటర్ల ఎత్తుకు నీళ్లు చేరుకున్నాయి. ప్రాజెక్టు సామర్థ్యం 20.175 టీఎంసీల కుగాను ప్రస్తుతం 17.396 టీఎంసీల నీరు ఉంది. ఎల్లంపల్లి నుంచి నీటి ఎత్తిపోతలను అధికారులు ప్రారంభించారు. ఇప్పటి వరకు హైదరాబాద్ మెట్రో పాలిటిన్ వాటర్ స్కీం కోసం 331 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. తాజాగా పెద్దపల్లి జిల్లా నంది పంప్ హౌస్‌కు శనివారం నుంచి నీటి విడుదల ప్రారంభం కాగా 12,600 క్యూసెక్కులను ఎత్తిపోస్తున్నారు.



రాళ్లవాగు లోలెవల్ వంతెనపై నుంచి ప్రవహిస్తున్న నీరు



బెల్లంపల్లిలో కూలిపోయిన పాత మున్సిపల్ కార్యాలయం



హమాలీవాడలో నిలిచిన వరదనీరు

బాధితుల ఫిర్యాదులపై స్పందించాలి

- రామగుండం సీపీ ఎం శ్రీనివాస్



సమావేశంలో మాట్లాడుతున్న సీపీ ఎం శ్రీనివాస్

మంచిర్యాల అర్బన్, జూలై 27: పోలీస్ సిబ్బంది డయల్ 100, 112 నంబ ర్లకు బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలని రామ గుండం సీపీ ఎం శ్రీనివాస్ అన్నారు. కమిషనరేట్ కార్యాలయంలో శనివారం డయల్ 100, 112 కాల్స్‌పై స్పందన, అధికారులు, సిబ్బంది పనితీరుపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. పెద్దపల్లి జోన్ అధికారులు, సిబ్బందితో నేరుగా మాట్లాడారు. మంచిర్యాల జోన్ పరిధిలోని డీసీపీ, ఏసీపీ, సీఐలు, ఎస్సైలు, బ్లూకోల్ట్స్, పెట్రోకార్ సిబ్బందికి జూమ్ మీటింగ్ ద్వారా సూచనలు చేశారు. ఫోన్ కాల్ వచ్చిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యను పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోకార్ నిరంతరం 24/7 గస్తీ నిర్వహించాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని, స్కూల్స్ కాలేజీలు, బస్టాండ్, రద్దీ ప్రాంతాల్లో విసిబుల్ పోలీసింగ్ పెట్రోలింగ్ నిర్వహించాలని చెప్పారు. సమస్యాత్మక, లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తే, నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలు, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాం తాలను ఎస్‌హెచ్‌ఓలు సందర్శించాలని సీపీ ఆదేశించారు. కాల్స్ వచ్చిన తర్వా త బాధితులను చేరుకునే సమయాన్ని తగ్గించాలన్నారు. తొందరగా సంఘ టనా స్థలాన్ని చేరుకుంటే పోలీసులపై ప్రజల్లో మరింత నమ్మకం ఏర్పడు తుందని తెలిపారు. సమావేశంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తహసీల్దార్ల బదిలీ

మంచిర్యాల, జూలై 27 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని పలువురు తహసీల్దార్లను బదిలీ చేస్తూ కలెక్టర్ కుమార్ దీపక్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. బెల్లంపల్లి ఆర్డీవో కార్యాలయ కార్యనిర్వహణ అధికారిగా జ్యోత్స్నను నియ మించారు. హాజీపూర్ తహసీల్దార్‌గా శ్రీనివాసరావు దేశ్‌పాండే, మంచిర్యాల తహసీల్దార్‌గా రఫతుల్లా హుస్సేన్, లక్సెట్టిపేట తహసీల్దార్‌గా ఏ దిలీప్ కుమార్, కలెక్టర్ కార్యాలయ సూపరింటెండెంట్‌లుగా ఆర్ అర్వింద్‌కుమార్, పీ సతీష్‌కుమార్, ప్రొటోకాల్ సూపరింటెండెంట్‌గా రాఘవేంద్రరావు, మంచిర్యాల ఆర్డీవో కార్యాలయ కార్యనిర్వహణ అధికారిగా కే రమేశ్ నియమితులయ్యారు.

పచ్చదనం పెంపొందించాలి



మొక్కలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ సుర్మిళ్ల వేణు

నస్పూర్, జూలై 27: మున్సిపాలిటీలోని వార్డులోని ఇళ్లలో పచ్చదనం మరింతగా పెరగాలని మున్సిపల్ చైర్మన్ సుర్మిళ్ల వేణు అన్నారు. వనమ హోత్సవం సందర్భంగా మున్సిపాలిటీలోని 15వ వార్డు సంఘ మల్లయ్య పల్లెలో శనివారం ఇంటింటికి ఆరు మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. వార్డులో ఇళ్ల యజమానులకు ఆరు మొక్కల చొప్పున వెయ్యి మొక్క లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ వేణు మాట్లాడుతూ ప్రతి ఇంటిలో ఆరు రకాల మొక్కలను నాటి పచ్చదనం పెంపుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ గెల్లు రజిత, మున్సిపల్ కమీషనర్ చిట్యాల సతీష్, ఆర్ఐ తిరుపతి, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ ప్రశాంత్, మున్సిప ల్ సిబ్బంది వార్డు ప్రజలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి

మంచిర్యాల అర్బన్, జూలై 27: పట్టణంలోని ఏసీసీ ప్రాంతంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందినట్లు పట్టణ ఎస్సై సురేష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం గద్దరాగడికి చెందిన గుర్రం రాజు (30) ఏసీసీ ప్రాంతంలో నడుచుకుంటూ రోడ్డు దాటుతుండగా సీసీసీ నస్పూర్‌కు చెందిన దుమ్మటి వినయ్‌కుమార్ (24) తన బైక్ (టీఎస్ 19ఎఫ్ 3833)ను అతివేగంగా నడుపుకుంటూ బెల్లంపల్లి నుంచి మంచిర్యాల వైపుకు వస్తూ రాజును ఢీకొట్టడంతో రాజు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ప్రమాదంలో వినయ్‌కుమార్‌కు తీవ్రగాయాలయ్యాయి. వినయ్‌కుమార్‌ను చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడని ఎస్సై తెలిపారు. బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రక్తదానంపై అపోహలు విడనాడాలి

బెల్లంపల్లి, జూలై 27: రక్తదానంపై అపోహలు వీడాలని ఆర్డీవో హరికృష్ణ అన్నారు. పట్టణంలోని తాపీ సంఘం భవనంలో శనివారం జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి సహకారంతో నిర్వహిం చిన మెగా రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల్లో కెల్ల రక్తదానం గొప్పదని చెప్పారు. రక్తదానంతో ఒకరి ప్రాణం కాపాడవచ్చని తెలిపారు. కాగా రక్తదాన శిబిరంలో 165 యూనిట్ల రక్తం సేకరించామని అధ్యక్షుడు ఆడెపు సతీష్ చెప్పారు. అనంతరం రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గెల్లి రాజలింగు, ఇండియన్‌రెడ్‌క్రాస్ సొసైటి చైర్మన్ కంకణాల భాస్కర్‌రెడ్డి, కోశాధికారి సత్యపాల్‌రెడ్డి,సభ్యులు అభినవ సంతోష్, కాసర్ల శ్రీనివాస్, కాసర్ల రంజిత్ , సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

బెల్లంపల్లి, జూలై 27: విద్యార్థులు గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ అన్నారు. బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం విద్యార్థులకు గంజాయి, మత్తు పదార్థాలు, ర్యాగింగ్ వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ విద్యార్థులు సిగరెట్, గం జాయి, గుట్కాలు,మద్యానికి బానిలసై విలువైన జీవితాలను నాశనం చేసుకో వద్దన్నారు. గంజాయి నిర్మూలనకు అందరు కృషి చేయాలన్నారు. ఎవరైనా గంజాయి విక్రయించినా, సేవించినా పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. అలాగే కాలేజీలో ర్యాగింగ్‌కు ఎవరు పాల్పడవద్దని, అందరు స్నేహ పూర్వకం గా ఉండాలని, శ్రద్ధగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచిం చారు. కార్యక్రమంలో ఎస్‌హెచ్‌వో దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వార్డు సభ్యుల రిజర్వేషన్ అమలు చేయాలి

దండేపల్లి, జూలై 27: ఏజెన్సీ గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల్లో ఎస్సీ వార్డు సభ్యుల రిజ ర్వేషన్‌ను అమలు చేయాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోళ్ల రాజమల్లు డిమాండ్ చేశారు. శనివారం దండేపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం గ్రామ పం చాయతీ ఎన్నికల షెడ్యూల్ ఖరారు చేస్తున్న సందర్భంగా ఏజెన్సీ ప్రాంత పరిస్థితులపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వ హించి ఎస్సీ, ఎస్టీలకు సరైన న్యాయం చేయాలని కోరారు.

బాధ్యతల స్వీకరణ

హాజీపూర్, జూలై 27: గుడిపేట 13వ బెటాలియన్ ఇన్‌చార్జ్ కమాండెంట్‌గా అడిషనల్ కమాండెంట్ వెంకట రాములు శనివారం బాధ్యతలు స్వీకరించారు. వెంకట రాములు 15వ బెటాలియన్‌లో సేవలందించి బదిలీలో భాగంగా 13వ బెటాలియన్‌కు వచ్చారు. అధికారులు, సిబ్బంది ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.

సీసీ కెమెరాలపై అవగాహన

చెన్నూరు, జూలై 27: మండలంలోని కత్తెరసాల గ్రామంలో శనివారం ఎస్ఐ శ్వేత సీసీ కెమెరాల ఏర్పాటు రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పిం చారు. ప్రతివాహనదారుడు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని తెలిపారు.

డిపార్ట్‌మెంటల్ స్టోర్‌ను తనిఖీ చేసిన ఎస్ఈ



అధికారులతో మాట్లాడుతున్న ఎస్ఈ శ్రావణ్‌కుమార్

మంచిర్యాల అర్బన్, జూలై 27: నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ మంచిర్యాల సర్కిల్‌లోని డిపార్ట్‌మెంటల్ స్టోర్‌ను విద్యుత్ శా ఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ఈ) ఎన్ శ్రావణ్‌కుమార్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాకు సం బంధించిన టీ అండ్ డీ పనులు, కొత్త సర్వీ సు ల మంజూరుకు కావాల్సినంత మెటీరియల్ సమృద్ధిగా ఉందన్నారు. మరమ్మతు పనులకు కావాల్సిన సామగ్రి అందుబాటులో ఉందన్నారు. కొత్త వ్యవసాయ కనెక్షన్లు, గృహ కనెక్షన్లు, గృహేతర సర్వీసులకు సంబంధించిన సామగ్రి అందుబాటులో ఉందన్నారు. వర్షాకాలంలో వర దల దృష్ట్యా ముందస్తు చర్యల్లో భాగంగా కా వాల్సినంత మెటీరియల్ అందుబాటులో ఉందని వివరించారు.. రాబోయే అవసరాలను దృష్టిలో పె ట్టుకొని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. వినియోగదారులకు 24 గంటల పా టు నాణ్య మైన విద్యుత్‌ను సరఫరా చేసేందుకు విద్యుత్ శాఖ సిద్ధంగా ఉందని తెలిపారు.

వసతి గృహాల్లోని సమస్యలు పరిష్కరించాలి

మంచిర్యాల కలెక్టరేట్, జూలై 27: జిల్లాలోని ప్రీమెట్రిక్, పోస్టుమెట్రిక్ వసతి గృహాల్లోని సమస్యలను పరిష్క రించాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్సీ డీడీ కార్యాలయంలో డీడీకి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా చిప్పకుర్తి శ్రీనివాస్, రేగుంట క్రాంతికుమార్‌లు మాట్లాడుతూ వసతి గృహాలు సమస్యలకు నిలయాలుగా మారాయన్నారు. విద్యార్థులకు సురక్షితమైన తాగునీరు లేదని, స్నానపు గదులు లేవని అన్నారు. కొన్ని వసతి గృహాలు శిథిలావస్థకు చేరుకు న్నాయని తెలిపారు. వెంటనే వసతి గృహాల్లోని సమస్యల ను పరిష్కరించాలని కోరారు.

కడుపునొప్పి భరించలేక వృద్ధుడి ఆత్మహత్య

కోటపల్లి, జూలై 27: మండల కేంద్రానికి చెందిన ఇప్ప నారాయణ (70) అనే వృద్ధుడు కడుపు నొప్పి భరించలేక శనివారం తన ఇంట్లో దూలానికి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఏఎస్ఐ లక్ష్మణ్ తెలిపిన వివ రాల ప్రకారం.. నారాయణ భార్య గతంలోనే మృతిచెందగా చెన్నూరులోని అతడి కుమారుడు సంపత్ ఇంట్లో నివసిస్తున్నాడు. కొంత కాలంగా అల్సర్‌తో బాధప డుతు న్నాడు. దీంతో మనస్తాపం చెందిన నారాయణ శనివారం ఉదయం చెన్నూరు నుంచి కోటపల్లిలోని తన స్వగృహానికి వచ్చి ఇంట్లో దూలానికి ఉరి వేసుకున్నాడు. కుటుం సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

- పోషకాహారం అందించాలి
- సమీక్షా సమావేశంలో కలెక్టర్ కుమార్ దీపక్



మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల కలెక్టరేట్, జూలై 27: అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా స్త్రీశిశు, వయోవృద్ధుల సంక్షేమాధికారి చిన్నయ్య, బాలల పరిరక్షణ అధికారి ఆనంద్‌తో కలిసి సీడీపీవోలు, సూపర్ వైజర్లతో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మా ట్లాడుతూ కేంద్రాల్లోని పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, తాగునీరు, పోషకాహారం అందించే విషయం లో జాగ్రత్త వహించాలన్నారు. కేంద్రాల పరిధిలోని పిల్లలు వందశాతం హాజరయ్యేలా చూడాలన్నారు. సూపర్‌వైజర్‌లు వారి పరిధిలోని కేంద్రాలను పరి శీలించి రిజిష్టర్‌లు, రికార్డులు తనిఖీ చేయా ల న్నారు. అనంతరం సఖి కేంద్రం హెల్ప్‌లైన్ పోస్టర్లను విడుదల చేశారు.

- పాఠశాలల్లో గుణాత్మక విద్య

ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మక విద్యను అం దించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుం టుందని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సమీ కృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో శనివారం డీఈవో యాదయ్యతో కలిసి అధికా రులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో తాగునీరు, మూత్రశాలలు, విద్యుత్, వంట శాల, అదనపు తరగి గదుల ఏర్పాటుతో పాటు మరమ్మతు పనులను చేపడుతున్నామని చెప్పారు. పాఠశాలల్లో కొనసా గుతన్న పనులకు సరిపడా నిధులు ఉన్నాయన్నారు. త్వరగా పనులు చేసి ఎంబీ రికార్డు సమర్పించినట్లయితే నాణ్యత ప్ర మాణాలు బిల్లులు చెల్లించనున్నామని తెలిపారు. గుత్తేదారులు నాణ్యత ప్రమాణాలు పాటించేలా ప్రధానోపా ధ్యాయులు, ఎంఈవోలు, వీవోలు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు.

- సీపీఆర్‌పై అవగాహన పెంచుకోవాలి

ఆకస్మిక మరణాలను నియంత్రించేందుకే ప్రతి ఒక్కరూ సీపీఆర్ గురించి తెలుసుకోవాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మాజీ రాష్ట్రపతి, శాస్త్రవేత్త ఏపీజే అబ్దుల్‌కలాం వర్ధంతి సందర్భంగా ప్రపంచ సీపీఆర్ దినోత్సవాన్ని పురస్కరిం చుకుని సమీకృత జిల్లా కార్యాలయల భవన స మావేశ మందిరంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛం ద సంస్థలు, మీడియా ప్రతినిధులకు సీపీఆర్‌పై డీఎం హెచ్‌వో అనితతో కలిసి అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఎంతో మంది గుండెపోటుతో మరణిస్తున్నారని, ఈ మరణాలను నివారిం చేందుకు ప్రతి ఒక్కరూ సీపీఆర్ (కార్డియో పల్మోనరీ రిససి టేషన్) ప్రక్రియ తెలుసుకుని ఉండాలన్నారు. కార్యక్ర మం లో ప్రభుత్వ వైద్యకళా శాల అసిస్టెంట్ ప్రొఫెసర్ కిరణ్‌నాయక్, ప్రోగ్రాం అధికారి కృపామయి, జిల్లా సంక్షేమా ధికారి చిన్నయ్య, మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్లు, సీడీపీవోలు తదితరులు పాల్గొన్నారు.